వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
శుక్రవారం 28 జూలై 2023



## సింగూరు ప్రాజెక్టుకు పోటెత్తిన వరద

### ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్

పుల్కల్: మెదక్ జిల్లాలోని పెద్ద ప్రాజెక్టు అయిన సింగూరును జిల్లా కలెక్టర్ ఆకస్మితంగా పర్యటించి కలెక్టర్ శరత్ మాట్లాడుతూ 3రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ప్రాజెక్టులోకి భారీగా కొనసాగుతున్న వరద ఉద్దేశించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ఎప్పటికీ అప్పుడు అప్రమత్త ంగా అని తెలియజేసిన అధికారులకు రెవెన్యూ అధికారులకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపా ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా గురువారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 22.936 టీఎంసీల కు చేరుకుంది గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టు ఎక్కువ భాగమైన కర్ణాటక మహారాష్ట్ర నుండి ఇన్ఫ్లో 25607 అవుట్ ఫ్లో 385 క్యూసెక్కులు నడుస్తుందని ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు.

## 19 మంది కార్మికులు సురక్షితం: కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి జూలై -27( వాయిస్ టుడే): భారీ వర్షాల నేపథ్యంలో వరద ప్రవాహం వలన బయటకు రాలేక చిక్కుకున్న 19 మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలం గోపాల్ పూర్ లోని మానేరు వాగుకు దగ్గర ఉన్న ఇసుక క్వారీలో పని చేస్తున్న వారు వరద ఉధృతి ఎక్కువ కావడంతో బయటికి రాలేక చిక్కుకున్న ప్రదేశం వద్దకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేరుకొని రక్షణ, సహాయక చర్యలు చేపట్టారు. ఇసుక క్వారీ వద్ద చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు నిర్వహించిన రెస్క్యూ ఆపరేషన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ తో కలిసి క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షించారు. మంథని మండలం బోయిన్ పేటకు చెందిన మత్స్యకారులు (గజ ఈతగాల్లు), గోదావరిఖనికి చెందిన మత్స్యకారులు (గజ ఈతగాల్లు) రెండు పడవలలో ఫైర్ సిబ్బందితో కలిసి ఏడు గంటలపాటు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి ఇసుక క్వారీలలో పనిచేసే మొత్తం 19 మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారని, ఏ ఒక్కరికి చిన్న ప్రమాదం కూడా జరగలేదని, ఒకరు కొట్టుకొనిపోయినట్లు వార్తలు వచ్చాయని, వారిని సైతం రక్షించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మానేరు వాగు వద్ద గల ఇసుక క్వారీ నుంచి సురక్షితంగా 19 మంది కార్మికులను బయటకు తీసుకురావడంలో పోలీస్, అగ్ని మాపక, రెవెన్యూ శాఖ, మత్స్యకారులు చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ కొనియాడారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బంది ఎదురైన జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 7995070699 నందు సంప్రదించాలని కలెక్టర్ అన్నారు. ఈ రెస్క్యూ ఆపరేషన్ లో డిసిపి వైభవ్ గైక్వాడ్, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమ, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఎంపీపీ శంకర్, ఎంపీడీఓ రమేష్, తహసిల్దార్ సిరిపురం గిరి, మంథని సి.ఐ. సతీష్, గోదావరిఖని ఏ.సి.పి. తుల శ్రీనివాస్ రావు, గ్రామ సర్పంచ్ సునీత, ప్రజా ప్రతినిధులు, పోలీస్, అగ్నిమాపక అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కలిసిన జిల్లా నాయిబ్రాహ్మణ జనశక్తి మరియు యువశక్తి సభ్యులు

కామారెడ్డి జూలై 27(వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఇందులో భాగంగా నాయి బ్రాహ్మణులు కుల వృత్తుల చేసుకునేలా G.O మంజూరు చేయవలసింది గా కొరడం జరిగింది, ఎమ్మెల్యే దీనిని సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది, మరియు కామారెడ్డి జిల్లా కమిటీహాల్ స్థలం అతితోందరలో కేటాయిస్తాని మాట ఇచ్చారు. ఇందులో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మరియు కామారెడ్డి జిల్లాయూత్ ప్రసిడెంట్ నరేందర్ నాయి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్లయ్య నాయి, జిల్లా ఉపాధ్యక్షులు నాందేవ్ నాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయి, జిల్లా యూత్ ప్రదాన కార్యదర్శి సంతోష్ నాయి పాల్గొనడం జరిగింది..

## మహిళాను ఆదుకున్న పోలీస్





కామారెడ్డి జిల్లా:జులై27(వాయిస్ టుడే ప్రతినిధి) సదాశివనగర్ మండలం అమర్ల బండ గ్రామానికి చెందిన సుంకరి దివ్య కడుపునొప్పితో బాధపడుతూ ఇబ్బంది పడుతుండడంతో అమర్ల బండ గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇవ్వగా అమర్ల బండ వాగు పొంగిపోర్లుతుండడంతో సదాశివనగర్ పోలీసులు వాగు వద్ద కు చేరుకొని పోలీస్ సిబ్బంది జి. సాయిలు, బంతిలాల్ లు ట్రాక్టర్ కేజీవిల్ సహాయం తో వాగు దాటించి మహిళను సురక్షితంగా పోలీస్ పెట్రో కార్ లో కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు.

## శ్రీ సాయి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కామారెడ్డి జిల్లా:జూలై 27 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో శ్రీ సాయి హాస్పిటల్ లో గాంధారి సర్పంచ్ మామ్మాయి సంజీవ్ యాదవ్ ఆధ్వర్యంలో 27 జూలై 2023 గురువారం రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శ్రీ సాయి హాస్పిటల్ గాంధారి లో మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ గుండెకు సంబంధించిన (కార్డియాలజీ )డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించబదినది కార్డియాలజీ డాక్టర్ స్పందన,మోహన్ ,అశోక్ గాంధీ సర్జన్ ,జయప్రకాష్ సింగ్ సర్జన్ రావడం జరిగింది దాదాపుగా 90 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు అందులో 2%ఐజుఎష్ట్రశీ,జుజ+% పరీక్షలు 80 మందికి అందించడం జరిగిందని వైద్యులు తెలపడం జరిగింది 24/7 సేవలు అందిస్తున్న శ్రీ సాయి హాస్పిటల్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ యాదవ్ తెలియజేయడం జరిగింది



## మనస్థాపంతో కానిస్టేబుల్ ఆత్మహత్య

కామారెడ్డి జిల్లా:జులై27(వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని బస్వన్నపల్లి గ్రామానికి చెందిన ఏలేటి నరేష్ రెడ్డి బుధవారం అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడు కామారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నట్లు మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నట్లు బంధువులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పొంగి పొర్లుతున్న షితువోర్రె పోల్కంపేటకు రాకపోకలు బంద్..



కామారెడ్డి జిల్లా:జులై 27(వాయిస్ టుడే ప్రతినిధి): లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామ సమీపంలో గల షితువోర్రె ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పొంగిపొర్లుతున్నది, దీనితో పోల్కంపేట్ లింగంపేట్ ప్రధాన రహదారిపై ఒర్రె ఉధృతంగా ప్రవహించడంతో పోల్కంపేట్ లింగంపేట్ రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి, లింగంపేట్ మెదక్ బస్సుకు అంతరాయం ఏర్పడింది, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చౌదరి చెరువు అలుగు పారడం ఒర్రె ఉధృతంగా ప్రవహిస్తోందని అన్నారు, వరద ప్రవాహం ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. వరద ప్రవాహం ఎక్కువ ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఎలాంటి ప్రమాదలు జరగకుండా ముందు జాగ్రత్తగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను రోడ్డుకు అడ్డంగా ఉంచారు, అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు ప్రయాణాలు పెట్టుకోవద్దని గ్రామంలో చాటింపు చేయించారు.

## బాన్సువాడలో భారీ వర్షాల కారణంగా కల్కి చెరువును పరిశీలిస్తున్న అధికారులు



కామారెడ్డి జిల్లా:జులై(వాయిస్ టుడే ప్రతినిధి) బాన్సువాడ పట్టణం పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలకు నిండిన బాన్సువాడ కల్కి చెరువు. సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు చెరువు గట్లను, పొంగుతున్న అలుగు ను పరిశీలించిన ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు. అదే విధంగా సభాపతి ఆదేశాల మేరకు నిన్న సాయంత్రం నుండి నిరవదికంగా కురుస్తున్న భారీ వర్షాలకు, పట్టణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా బాన్సువాడ పట్టణం పరిధిలోని డ్రైనేజీలను ఎప్పటికప్పుడు పరిశీలించడం, ఎక్కడైనా ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే పరిష్కారాన్ని చూడడం జరిగింది. స్పీకర్ ఆదేశాలతో బాన్సువాడ పట్టణం ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు పట్టణం పరిస్థితులను గమనించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పురపాలక సంఘం ఛైర్మెన్ జంగం గంగాధర్ జిల్లా రైతు బంధు సమితి కన్వీనర్ డాక్టర్ అంజిరెడ్డి ఆర్డీవో భుజంగరావు ఏంఆర్ఓ గంగాధర్ బాన్సువాడ సొసైటీ ఛైర్మెన్ ఎర్వాల కృష్ణా రెడ్డి , మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ వైస్ చైర్మన్ షేక్ జుబెర్ , సభాపతి వ్యక్తిగత సహాయకులు భగవాన్ రెడ్డి గారు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులు జాగ్రత్తగా ఉండాలి

### జై గౌడ్ మాచారెడ్డి మండల అధ్యక్షుడు కర్రోల్ల శేఖర్ గౌడ్



కామారెడ్డి జిల్లా:జూలై 27 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలో కురుస్తున్న వర్షాలకు కల్లుగీత కార్మికులందరూ అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని జై గౌడ్ మాచారెడ్డి మండల అధ్యక్షుడు కర్రోల్ల శేఖర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు వర్షం పడుతున్న సమయంలో తడిసిన చెట్లను ఎక్క రాదని పేర్కొన్నారు పొలాల్లో ఉన్న విద్యుత్ లైన్ దగ్గర్లో ఉన్న తడిచిన చెట్లు ఎక్కరాదని ఎక్కినట్లయితే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు గీత కార్మికులు మధ్యతరగతి వారు అయినందున కళ్ళు గీసే సమయంలో ఏదైనా జరగరానిది జరిగితే వారి కుటుంబ సభ్యులు ఇబ్బంది పడతారని పేర్కొన్నారు.గీత కార్మికులు ఈ వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నానని పేర్కొన్నారు మీ అమూల్యమైన ప్రాణాలు మీ జీవన వృత్తులకు వెలకట్టలేనిది అని పేర్కొన్నారు.గౌడ కులస్తులందరూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా కులవృత్తి పనులు నిర్వహిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరి శ్రీనివాస్ గౌడ్ దేవుళ్ళ స్వామి గౌడ్ ఇందూరి రామ గౌడ్, బొంబోతుల దేవేందర్ గౌడ్ పి వెంకట్ స్వామి గౌడ్ రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి పెద్ద చెరువుకు ఎగువ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున వరదరావడంతో ఉప్పొంగిపొర్లుతున్న పెద్ద చెరువు



కామారెడ్డి జిల్లా:జులై 27(వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి పెద్ద చెరువు అలుగు పొంగిపొర్లుతుంది, కామారెడ్డి పెద్ద చెరువు కింద ఉన్న GR కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీలో గల కౌండిన్య రెసిడెన్సిల్ ఇండ్ల నుండి వరద నీరు పారుతుంది. కామారెడ్డి పెద్దచెరువుకు ఎగువ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున వరద రావడంతో, ఉప్పొంగి పొర్లుతున్న పెద్ద చెరువు, ఈ సందర్భంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడారు కామారెడ్డి ప్రజలకు తెలియజేయునది ఏమనగా రాబోయే రెండు రోజులు భారీ నుండి అతి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉంది కాబట్టి. దయచేసి చెరువుల రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వరద ముప్పు పొంచి ఉందని తెలిస్తే వెంటనే 100 డయల్ కు ఫోన్ చేయాలని తెలిపారు. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ముప్పు ప్రాంతాలకు గుర్రైనట్టయితే మాకు తెలియజేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సిఐటియు తెలంగాణ బీడీ &సీగర్ వర్కర్స్ యూనియన్‌లో భారీ చేరికలు

కామరెడ్డి జిల్లా:జూలై 27 (వాయిస్ టుడే ప్రతినిధి): సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కామారెడ్డి మండలం చిన్న మల్లారెడడ్డి టెలిఫోన్ బీడీ సెంటర్ కు సంబంధించిన 52 బ్రాంచ్ లోని టేకేదారులు సిఐటియు పోరాటానికి ఆకర్షితులై సీఐటీయూలో చేరడం జరిగింది గతంలో సిఐటియు చేసిన పోరాటాల వలన జీవన భృతి గాని తదితర న్యాయమైన డిమాండ్లకు కోసం పోరాటం చేసింది అలాగే బీడీ కార్మికులకు టేకేదారులకు చాటన్ కార్మికులకు బట్టి కార్మికులకు ప్యాకింగ్ కార్మికులు కు కూడా బీడీ పింఛన్ వచ్చే విధంగా పోరాటం ఉంటుందని అలాగే సిఐటియు లో కి వచ్చిన 52 మంది బ్రాంచ్ లోని కార్మికులను సాదరంగా ఆహ్వానిస్తున్నాము చేరిన వారందరికీ అభినందనలు శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో టేకేదారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథం.. స్టేట్ జెంట్ సెక్రెటరీ మంగలు పల్లి దేవదాసు,స్టేట్ కమిటీ మెంబర్ గాలి నారాయణ.. టెలిఫోన్ బీడీ దోమకొండ సెంటర్ అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రెటరీ మహాదేవ్,శంకర్ ముత్తయ్య, ముజాహిద్,52 మంది పాల్గొన్నారు.



## రోడ్డు వేశారు బ్రిడ్జి మర్చిపోయారు. . రాకపోకలకు అంతరాయం

కామారెడ్డి జిల్లా:జూలై 27 (వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా ఉమ్మడి మాచారెడ్డి పాల్వంచ మండలం వాడి, పరిధిపేట్ రోడ్డు మధ్యలో లొట్టివాగు గత వారం రోజులనుండి కురుస్తున్న వర్షాలకు బ్రిడ్జి లేక రోడ్డుపై వాగు పొంగి పోతుంది. కాబట్టి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని మూడు గ్రామాల ప్రజలు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ దృష్టికి తెస్తున్నామని జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు చర్య తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం చేపడితే రాకపోకలకు అంతరాయము ఎటువంటిది ఉండదని కామారెడ్డి నుండి బీబీపేట వరకు, బీబీపేట నుండి కామారెడ్డి వరకు పాల్వంచ వాడి, ఫర్ ది పెట్ జనగామ గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని బ్రిడ్జి త్వరగా ఏర్పాటు చేస్తే ప్రజలకు నిత్యం పోయే వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని తక్షణమే ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి మంజూరు చేసి వేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరారు .



## గాంధారి నుండి బాన్సువాడకు వెళ్లే రహదారి వెంటనే బాగు చేయాలి..

కామారెడ్డి, జూలై 27 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పోతంగల్ గ్రామ గేటు నుండి ఉన్న రోడ్డును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గాంధారి నుండి బాన్సువాడ వెళ్లే రహదారి వర్షం తో పూర్తిగా ధ్వంసమై ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని నిత్యం వందలాది వాహనాలు బురదలో కూరుకుపోయి అలాగే జారిపడి ప్రజలకు నానా అవస్థలు అవుతున్నాయని అన్నారు.కావున స్థానిక ఎమ్మెల్యే సురేందర్ నిర్లక్ష్యం, సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే ఈ విధంగా తయారైందన్నారు వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రెండు రోజుల ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా రాకపోకలకు అంతరాయం కలుగుతూ ప్రజలు నానా అవస్థలు పడుతున్న దృష్ట్యా వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి మరమత్తులు చేయించాలని లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఎమ్మెల్యే సురేందర్ కి హెచ్చరించడం జరిగింది..

## పోచారం ప్రాజెక్టును సందర్శించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజుల సురేందర్



కామారెడ్డి జిల్లా:జూలై 27 (వాయిస్ టుడే ప్రతినిధి) ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్ట్ నుండి దిగువకు ఔట్ ఫ్లో 30 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తూ నిజాంసాగర్ ప్రాజెక్ట్ లోకి చేరుతున్నందున నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా నాగిరెడ్డిపెట్ మండలంలోని పలు గ్రామాలలో పంట పొలాలకు ముప్పు వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యల దృష్ట్యా నేడు ఆ ముంపు ప్రాంతాలను మరియు నిండు కుండలా ప్రవహిస్తున్న పోచారం ప్రాజెక్ట్ ని సందర్శించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అధికారులతో మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నారాయణ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్దయ్య, సొసైటీ చైర్మన్ నర్సింలు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, కిరణ్ కుమార్, మురళి, నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, సంగయ్య, యాదగిరి, బాబు తదితరులు ఉన్నారు.

## కొనాయిపల్లి, బ్రాహ్మణపల్లి సంగెం రేవ్ వాగు ఉధృతం రైతులు ప్రాణాలు అరచేతుల్లో..

కామారెడ్డి జిల్లా:జూలై 27 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో గల బ్రాహ్మణపల్లి కొనాయిపల్లి సమీప రైతులు వర్షాకాలం వస్తే చాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది బ్రిడ్జి నిర్మాణం చేస్తామని గత ఎన్ని ప్రభుత్వాలు వచ్చి వెళ్లినప్పటికీ రైతుల కోసం ఇది చేస్తాం అది చేస్తామని చెప్పడమే తప్ప రైతులకు ఏమి చేసింది ఏమీ లేదని బ్రిడ్జి నిర్మాణం చేస్తామని ప్రతిసారి వచ్చిన ఎమ్మెల్యేలందరూ మాట ఇచ్చి మాట తప్పడం తప్ప పని చేసిన పాపం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతుల యొక్క ఆవేదనను అర్థం చేసుకొని ఇకనైనా ఎమ్మెల్యే జాజల సురేందర్ గత సంవత్సరం కింద రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ గాంధారి రోడ్డు నిర్మాణం శంకుస్థాపనకు వచ్చినప్పుడు బ్రిడ్జ్ నిర్మాణానికి కూడా మంజూరు అయిందని సంవత్సరంలోపు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని మాట ఇచ్చారు చెప్పి సంవత్సరం దాటుతున్నప్పటికీ ఇంకా పూర్తికాలేదు కావున ఎమ్మెల్యే సురేందర్ దీనిపై దృష్టి సారించి రైతుల పక్షపాతి అంటున్న ఎమ్మెల్యే ఇకనైనా దృష్టి సారించి రైతుల యొక్క ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరుకుంటు బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ తెలియజేస్తున్నారు.